1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

సోమవారం | ఏప్రిల్ 01, 2024 | www.navatelangana.com

నేడు జిల్లాకు మాజీ మంత్రి కేటీఆర్ రాక

నవతెలంగాణ-నల్లగొండటౌన్



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రానికి రానున్నారు. పట్టణంలోని లక్ష్మీగార్డెన్‌లో నిర్వహించే నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గ సమావేశంలో పాల్గొననున్నారు.ఈ సమావేశానికి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొంటారు.

సత్యవతి ఆస్పత్రిలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

పట్టణంలోని దేవరకొండ రోడ్డు సత్యవతి ఆస్పత్రిలో 50 ఏండ్లు దాటిన వయసుగల వారందరికీ నేటి నుండి ఈ నెల 10 తేదీ వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ సూరేపల్లి సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ శిబిరంలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అపాయింట్మెంట్ కోసం 9676686664లో సంప్రదించాలని తెలిపారు. ఈ శిబిరాన్ని నల్లగొండ పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తెరపైకి చైన్‌లింక్ స్కీములు

- ఉన్నత విద్యావంతులను మోసం చేస్తున్న తీరు
- రూ.లక్షల్లో పెట్టుబడి డబుల్ రెట్లతో గిట్టుబాటు, ఇదే మోసగాళ్ల టార్గెట్
- గుట్టుచప్పుడు కాకుండా పెట్టుబడుల దందా.. సోషల్ మీడియా వాట్సాప్‌ల ద్వారా ప్రచారం
- పరిజ్ఞానం పెరుగుతున్నా తగ్గని నేరాలు
- పోలీసుల ముందస్తు చర్యలే నేరాలకు కట్టడి
- ఇప్పటికే పలు కేసులను చేదించిన నల్లగొండ పోలీసులు
- ఐతే కేసులేగా అంటూ మళ్లీ కొత్త దందాలకు ముహూర్తం
- మోసపోతున్న ప్రజలు



నవతెలంగాణ-నల్లగొండటౌన్

మాయాలేదు మంత్రం లేదు.. అలా పెట్టుబడి పెట్టండి ఇలా డబుల్ అయి వస్తాయి... మీకింద చైన్ పెంచండి బోనస్‌లు కూడా వస్తాయంటూ, స్టాలిన్ సినిమాలోని లాజిక్‌ని వాడుతూ, అమాయక జనాలను నిండా ముంచుతున్నారు బురిడీ గాండ్లు. డైరెక్టర్, సిల్వర్ డైరెక్టర్, కార్ ఫండ్, హెరీమ్ ఫండ్ అంటూ అమాయకులకు నిండా గుండుకోడుతున్నారు. ఇందుకోసం ముందుగానే కొంతమంది బఫూన్లను ఎంపిక చేసుకొని, వారితో మేము ఈ స్కీమ్‌లో లాభాలు పొందాం, కార్, ఇండ్లు, బైక్స్ కొన్నామంటూ సుద్దపూస కతలు అల్లుతూ, మోటివేషన్ చేసి మరి బలవంతంగా పెట్టుబడులను పెట్టిస్తున్నారు.పట్టణ ప్రాంతాలలో ఒక ఇల్లు అద్దెకు తీసుకొని, విలువైన ఫర్నిచర్, లైటింగ్స్, వంటి అదిరిపోయే మ్యాజిక్ చేసి నమ్మకం కలిగిస్తున్నారు . మా కంపెనీలో పెద్ద పెద్ద పోలీస్ ఆఫీసర్లు, డాక్టర్లు, యాక్టర్లు, బిజినెస్ మ్యాన్ లు, రాజకీయ నాయకులు కూడా పెట్టుబడులు పెట్టారని, వచ్చిన వారిని నమ్మిస్తారు. మరి ఈ డబ్బులతో ఎంచేసి మాకు లాభాలు ఇస్తారని అడిగిన వారికి, స్టాక్ మార్కెట్, షేర్ మార్కెట్, రియల్ ఎస్టేట్, బెట్టింగ్ వంటి పెట్టుబడులు పెట్టి మన కంపెనీ లాభాలు అందిస్తుందని బురిడీ కొట్టిస్తారు.ఇదంతా నమ్మి పెట్టుబడి పెట్టిన వారికి సున్నం రుద్దేప నిలోపడ్డారు ఈ కేటుగాళ్లు. మరి ఇంతటి సాహసానికి తెర లేపినవ్యక్తులు ఏమైనా చదువుకున్నారా అంటే, కనీస అక్షర జ్ఞానం లేనివ్యక్తులే డిగ్రీలు పొసైన వారిని నిండా ముంచుతున్నారనితెలుస్తుంది. ఒక పక్క పోలీస్, మీడియా హెచ్చరిస్తున్నా కానీ అవేమిపట్టించుకోకుండా ఈ మాయాజాలంలో పడిపోతున్నారు జనాలు..ఇక అసలు విషయం తెలుసుకున్నాక సదరు పెట్టుబడిదారులు ఒకపక్క ఇజ్జత్ కి బయపడి, మరోపక్క వారు చెప్పే మాయమాటలుమళ్లి నమ్మి చివరికి ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారుబాధితులు... ఈ సమస్యల వల్ల కుటుంబాలలో గొడవలు మొదలైసంసారాలు కూడా ఆగం అవుతున్నాయి. ఇలాంటి సంఘటన వల్ల టంగుటూరు గ్రామంలో ఒక కుటుంబం బలైపోయే పరిస్థితినితెచ్చింది.. ఈ నకిలీ కేటుగాళ్ల వలలో చిక్కి రాజకీయ భవిష్యత్ ఉన్న యువత కూడా ప్రజల్లో చెడైపోతున్నారు. ఇజ్జత్ కోసంలో లోపల కుమిలిపోతూ చాలా మంది ఇబ్బంది పడుతున్నారు.ఇప్పటికే నల్లగొండ జిల్లా పోలీసులు ఇలాంటి కేసులతో పాటు సైబర్‌నేరాలపై కూడా ఉక్కుపాదం మోపారు.డబుల్ ధమాకా వంటి కేసులను ఛేదించి కోట్ల రూపాయలను రికవరీ చేశారు. ఇలాంటి ఎన్ని కేసులను ఛేదించినా నేరస్థులు మళ్లి కొత్తదందాలకు తెరలేపుతున్నారు. ఈజీ మనికి అలవాటుపడి మోసాన్నే వృత్తిగా మలుచుకున్నారు. ఈ నేపథ్యంలో తన్విత, విప్స్ వంటి స్కీంల పేరిట నల్లగొండ జిల్లాలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టించి, నేడు వాటి పరిస్థితి ఎటూ తేలని చిక్కుముడిగా తయారైందన్న ఆరోపణలు గట్టిగా వినపడుతున్నాయి. నల్లగొండ జిల్లాలోని మర్రిగూడ, దేవరకొండ మండలాలతోపాటు చుట్టూపక్క మండలాలలో వీటి బాధితులు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది.ప్రస్తుతం వాటి పరిస్థితి ఏంటనేది, పెట్టుబడిదారులకు అర్థం కాని సమస్యగా మారింది. డబ్బులు వస్తాయనే ఆలోచనలోనే ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే పలు మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తున్న పోలీసులు ప్రజలకు మరింత అవగాహన కల్పిస్తూ ఈ మోసాల బారిన పడకుండా ప్రజలను కాపాడాలని నిపుణులు కోరుతున్నారు.

చెరువులు, కాలువల వద్ద జాగ్రత్తలు పాటించాలి

- పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలి
- జిల్లాలో నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు
- ఎస్పీ చందనాదీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో చిన్న పిల్లలు,యువకులు ఈత సరదా కొరకు వెళ్లి ఈత రాకపోవడంతో ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని, బావులు, చెరువులు , కాల్వల వద్ద ఈత చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ చందనాదీప్తి ఆదివారం తెలిపారు.వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో పాఠశాలలు లేకపోవడంతో గ్రామీణప్రాంతాల్లో యువకులు, పిల్లలు స్నేహితులతో కలిసి ఈత సరదా కొరకు బావుల వద్ద కాలువల్లో, చెరువుల్లో ఈతకు పోతుంటారు ఈత రాని వారు బావిలోకి,చెరువులోకి దిగి ప్రమాదాల బారిన పడిన సంఘటనలు ప్రతి సంవత్సరం కొన్ని ప్రాంతాలలో చోటు చేనుకుంటున్నాయని తెలిపారు.ఈత కొట్టే సమయంలో ఈ క్రింది జాగ్రతలు పాటించాలన్నారు. ఈత రానివారు బావుల వద్దకు వెళ్లరాదన్నారు.ఒకవేళ ఈత నేర్చుకోవాలి అంటే తల్లిదండ్రులు సమక్షంలోనే ట్యూబు లు మరియు తాడు సహాయంతో నేర్చుకోవాలన్నారు. వరద ప్రవాహాలు ఎక్కువగా ఉండే కాల్వలలో ఈదరాదు ప్రవాహానికి కొట్టుకపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.రాతి కట్టడాలు ఉన్న బావులలో ఎక్కువ ఎత్తు నుంచి దూకకూడదన్నారు.బావుల యొక్క లోతు మీద మీద అవగాహన ఉండాలన్నారు. చెరువులలో వేసవి కాలంలో నీరు తక్కువగా ఉండడం వల్ల ఈత చేసే సమయంలో బుడదలో ఇరుక్కునే అవకాశాలు ఎక్కువ, మృత్యకారులు వేసిన వలలలో పడి మృత్యువాత పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు.

జిల్లాలో నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు..

జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని ఏప్రిల్ 1 నుండి 30 వరకు నెల రోజుల పాటు జిల్లావ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని ఎస్పీ చందనాదీప్తి అన్నారు.పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు.శాంతిభద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు.జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధసంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసు వారికి సహకరించాలని సూచించారు.అనుమతి లేకుండా పైచర్యలకు పాల్పడితే సంబంధితవ్యక్తులపై చట్టరిత్య కఠినచర్యలు తీసుకుంటామన్నారు.

భువనగిరిలో సీపీఐ(ఎం) ను గెలిపించండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు

రాజకీయాలో విలువలు భ్రష్టుపడుతున్న కాలంలో వాటిని కాపాడడానికి సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం కోరారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.కేంద్ర రాష్ట్ర కమిటీ నిర్ణయంతో భువనగిరి పార్లమెంట్ స్థానానికి సీపీఐ(ఎం) పోటీ చేస్తుందన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గపరిధిలోని భువనగిరి, ఆలేరు, జనగామ, ఇబ్రహీంపట్నం, మునుగోడు, తుంగతుర్తి, నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గాలు కమ్యూనిస్టు ఉద్యమకేంద్రాలని తెలిపారు. నిబద్ధత నిక్కచ్చిగా పనిచేసి ఎండి జహంగీర్ గెలుపు కోసం ప్రతికార్యకర్తా కృషి చేయాలన్నారు.ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శిగా ఈ ప్రాంత సమస్యలపై అనేక ఉద్యమాలలో పాల్గొన్నారన్నారు. తన సొంత గ్రామంలో పార్టీ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించిన వ్యక్తి అని అన్నారు.ఈ ప్రాంత ప్రజల సమస్యలను పార్లమెంట్‌లో గత అభ్యర్థులు ప్రస్తావించ లేకపోయారని, కమ్యూనిస్టులు మాత్రమే ప్రజల సమస్యలపై మాట్లాడతారని తెలిపారు.గతా రాజకీయపక్షాలు చేసే



రాజకీయ జిమ్మిక్కులకు ప్రజలు మోసపోకుండా, ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడుతున్న కమ్యూనిస్టులను గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండ లకార్యదర్శి మోగుదాల వెంకటేశం, మండల సహాయకార్యదర్శి జెర్రిపోతుల ధనంజయగౌడ్, సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య, కొత్తపల్లి నర్సింహ,గౌసియాభేగం,పాల్గొన్నారు.

బూత్ కమిటీ సభ్యులు సైనికుల్లా పనిచేయాలి

నవతెలంగాణ-చండూరు

చండూరు పట్టణంలో గల 205,206 ,207 ,209, 212, 214,215 బూత్ కమిటీలకు ఆదివారం పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్, అధ్యక్షులను నియమించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి బూత్ కమిటీ సభ్యులు సైనికుల్లా పనిచేసి బూర నర్సయ్యగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అందేలా చేయాలని కోరారు. అనంతరం బూత్ కమిటీలకు అధ్యక్షులను నియమించారు.,205, బూత్ కమిటీ అధ్యక్షుడిగా పల్లెగోని చంద్రమౌళి, 206 బూత్ కమిటీ అధ్యక్షుడిగా దుస్స గణేష్,207 బూత్ కమిటీ అధ్యక్షుడిగా దోటి శివకుమార్,209 బూత్ కమిటీ అధ్యక్షుడిగా కల్లెట్ల పెద్ద పాండు,212 బూత్ కమిటీ అధ్యక్షుడిగా చెరుపల్లికృష్ణ,214 బూత్ కమిటీ అధ్యక్షుడిగా తరికంటిరాజు,215 బూత్ కమిటీ అధ్యక్షుడిగా సంపత్ భూపతిరెడ్డి లను నియమించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు



కోమటి వీరేశం, రైతు సేవ సహకార సంఘం డైరెక్టర్ బోడ అంజనేయులుగౌడ్, తడకమల్ల శ్రీధర్, కటికం నరేష్, తదితరులు పాల్గొన్నారు

పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

నవతెలంగాణ-చండూరు

స్థానిక కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సమావేశానకి వరంగల్ నిట్ ప్రొఫెసర్ డాక్టర్ చెరుకు రామలింగస్వామి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు చదువు యొక్క ప్రాముఖ్యత, జీవితంలో వాళ్ళ లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలో దిశా నిర్దేశం చేశారు. డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో ఉండి చదివినట్టు అయితే జీవితంలో మీ లక్ష్యాన్ని చేరుకోవచ్చున్నారు.పాఠశాల



కరెస్పాండంట్ శ్రీ గొట్టిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్య యొక్క ప్రాముఖ్యత వివరిస్తూ ఈ పోటీ ప్రపంచం లో కష్టపడి చదివినట్టయితే ఉన్నత స్థానాన్ని చేరుకుంటారని తెలియజేశారు.పాఠశాల ప్రిన్సిపాల్ షేక్‌మహబూబ్‌అలీ మాట్లాడుతు పాఠశాల ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆట పాటలతో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి కే.శేఖర్‌రెడ్డి, పాఠశాలల ఇన్‌చార్జిలు కే.స్వప్న సరిత, వైస్ ప్రిన్సిపాల్ మిల్క్‌రాజు, ఉపాధ్యాయులు శేఖర్, చారి, తాజోద్దీన్ పాల్గొన్నారు.



పొంచి ఉన్న ప్రమాదం కూలేందుకు సిద్ధంగా ఉన్న చెట్టు

నవతెలంగాణ-రామన్నపేట

ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు దురదృష్టానో దేవుడినో నిందిస్తాం మన నిర్లక్ష్యం ఎంతుందో అని మాత్రం ఆలోచించం ఇది మానవ నైజమే. రోజు జరిగే ప్రతి ప్రమాదంలో మానవ నిర్లక్ష్యం స్పష్టంగానే ఉంటుందనడంలో సందేహమే లేదు. ప్రమాద సంకేతాలను ముందుగానే గుర్తించి ఏమాత్రం నిర్లక్ష్యం లేకుండా తొలగిస్తే అసలు ప్రమాదం అంటూ జరగదనే చెప్పొచ్చు. రామన్నపేట పట్టణము నుండి చిట్యాల వైపు వెళ్లే రోడ్డులో ఇరువైపులా పదుల సంఖ్యలో పెద్దపెద్ద వృక్షాలు ఎండిపోయి శిథిలావస్థకు చేరి కూలుటకు సిద్ధంగా ఉన్నాయి. అందులో రెండు మూడు చెట్లు ఏ సమయంలోనైనా అవి కూలి రోడ్డుకు అడ్డంగా పడే ప్రమాదం ఉంది. ఏ చిన్న పాటి గాలి దుమారం వచ్చిన, అదే సమయంలో ఆ రోడ్డులో ఏదైనా వాహనం వెళుతున్న ఆ చెట్టు విరిగి రోడ్డు అడ్డంగా పడితే ఎంతటి ప్రమాదం జరుగుతుందో మనం ఊహించవచ్చు. అప్పుడు బాధ్యతను మరిచిన అధికారులు ఉరుకులు పరుగులు పెడతారు. ఎండిన చెట్లను తొలగించే కార్యక్రమం నిర్వహిస్తారు. ఏవో తాత్కాలిక చర్యలు చేపడతారు. అలాంటి ప్రమాదం జరగకముందే అధికారులు వేగవంతంగా స్పందించి ఎండిపోయిన కూలుటకు సిద్ధంగా ఉన్న చెట్లను తొలగించాలని రాబోయే ప్రమాదాన్ని నివారించాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ప్రభుదాస్

నవతెలంగాణ-చండూరు



బహుజన్ సమాజ్ పార్టీ 93 మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జిగా నేరళ్ల ప్రభుదాస్‌కు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ నియామకపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షులు ఏకుల రాజారావు ఆధ్వర్యంలో ఇటీవల నల్గొండలో నిర్వహించిన సన్నాక సమావేశంలో ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఇచ్చిన బాధ్యతలను బహుజన సమాజం పట్ల సబ్బండవర్గాలకు ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ అగ్రకుల పేదల పక్షంగా నా కర్తవ్యాన్ని నెరవేరుస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ మంతపురి బాలన్న, ఉపాధ్యక్షులు దాగిళ్ళ దయానంద్, ప్రధానకార్యదర్శి మేడి ప్రియదర్శిని, తదితరులు పాల్గొన్నారు.

పలు శుభకార్యాలలో పాల్గొన్న వీరేశం



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం నకిరేకల్ పట్టణంలోని వివిధ ఫంక్షన్ హాళ్లలో జరిగిన శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను, చిన్నారులను ఆశీర్వదించారు. నకిరేకల్ పట్ట ణానికి చెందిన గుండువెంకన్న కుమారుడి వివాహం, తుమ్మలరవి కుమారుడి జన్మదిన వేడుకలు, బండారు నర్సింహ కుమార్తె కుమారుడు ల పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం, శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన యరకల వెంకటేశం కుమారుడి వివాహ రిసెప్షన్, అడ్లూరు గ్రామానికి చెందిన గోనే యాదగిరిరెడ్డి కుమార్తె కుమారుడు పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో వేముల వీరేశం పాల్గొని ఆశీర్వదించారు.

శాలివాహన సంఘం వెలిమినేడు గ్రామ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఆదివారం శాలివాహన సంఘం భవనములో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా ఆరూరి జానయ్య, ఉపాధ్యక్షులుగా అరూరి నరసింహ, ప్రధాన కార్యదర్శిగా ఆరూరి జంగయ్యడైరెక్టర్లుగా అరూరి రాములు, అరూరి లింగస్వామి, ఆరూరి రమేష్,ఆరూరి శ్రీను, బొడ్డుపల్లి శ్రీనివాస్, ఏరుకొండ బసవయ్య ఆరూరి ధనుంజయ, స్వామిలను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీని వ్యవస్థాపక సంఘ ం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన ఆరూరి జానయ్య మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి,వివిధ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరూరి వీరయ్య, మాజీ ఎంపీటీసీ ఆరూరి శ్రీనివాస్,అరూరి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మహిళకు ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-శాలిగౌరారం

రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబంలో సంవత్సరం లోపే భర్తను, కొడుకును పోగుట్టుకున్న శాలిగౌరారం ఎస్సీ కాలనీ కి చెందిన ఎలిజాల భిక్షమమ్మకు స్థానికులు 16500 రూపాయల ఆర్థికసాయం అందజేశారు. కాలనీకి చెందిన వార్డు సభ్యులు గుండ్ల సురేష్ అనాథ అయిన ఎలిజాల భిక్షమమ్మ కుటుంబానికి ఆర్థికసాయం చేయాలని స్థానిక వాట్సాప్ గ్రూపులో పెట్టాడు. వెంటనే స్పందిన స్థానికులు మానవ సేవయే మాధవ సేవగా భావించి తమకు తోచిన విధంగా ఆర్థిక చేయగా మొత్తం 16500 రూపాయలు వచ్చాయి.వచ్చిన డబ్బులను భిక్షమమ్మకు ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో గుండ్ల సురేష్,గుండాశంకర్, గంట మహేష్, బండారు రఘు,తమ్మిశెట్టి వెంకటేష్, బండారు శేఖర్,బండారు లింగయ్య,సుంచు ముత్తయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చివ్వెంల

రైతులు ధాన్యం కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ ఇన్‌చార్జి సెక్రెటరీ రామనర్సమ్మ తెలిపారు. ఆదివారం మండలపరిధిలోని బండమీదిచందుపట్ల, పిల్లలజగ్గుతండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలుకేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతుధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎల్కకృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, మహేందర్, వీరన్న,సందీప్, మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా రన్‌ఫర్ జీసస్

నవతెలంగాణ-చివ్వెంల

గుడ్ ఫ్రైడే, ఈస్టర్‌లను పురస్కరించుకుని చివ్వెంల గ్రామం లో ఆదివారం రన్‌ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చివ్వెంల మన్నా చర్చి ఆధ్వర్యంలో రన్‌ఫర్ జీసస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు.పాస్టర్ బి.సామ్యేల్ జెండా ఊపి రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంగీత పరిచర్య బెన్ని బ్రదర్స్, విశ్వాసులు, సంఘ పెద్దలు, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.



అన్నదాతకు అండగా ఉంటాం

- రైతులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు
- వెలుగుపల్లిలో ఎండిన పంటలను పరిశీలించిన మాజీ సీఎం కేసీఆర్

నవతెలంగాణ-తుంగతుర్తి

బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అన్నదాతకు అండగా ఉంటుందని,రైతులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో గోదావరి జలాలు రాక ఎండిపోయిన వరి పంటలను పరిశీలించి మాట్లాడారు.రోజురోజుకు భూగర్భ జలాలు అడుగంటి సాగునీరు లేక పంట పొలాలు ఎండిపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారన్నారు.సాగునీరు లేక పంటలు ఎండి పుట్టెడు దుఃఖంలో ఉన్న రైతులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు.పంటలు ఎండడానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని విమర్శించారు.కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ వద్ద కుంగిపోయిన మూడు పిల్లర్లను భూతద్దంలో చూపెడుతూ రైతులకు సాగునీరు ఇవ్వడం లేదన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కడుపు మంటతో మేడిగడ్డను రిపేర్ చేయకుండా రైతుల పంటలను ఎండబెడుతుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 20 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.30వేల నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పలువురు రైతులు తమ పంటపొలాలు ఎండిపోయిన తీరును మాజీ సీఎం కేసీఆర్‌కు వివరించారు. రైతులు దయ్యాల వెంకటనారాయణ,ఆంగోతు హర్ష, సైదులు,సోమ్లా,భూక్యాశ్రీను, ఆంగోతు సాలమ్మ,సురేష్ ,వెంకన్నను పరామర్శించారు.ఐదారేండ్లుగా గోదావరి జలాలు రావడంతో తుంగతుర్తి ప్రాంతమంతా సస్యశ్యామలంగా ఉందన్నారు.చెరువులు,కుంటలు గోదావరి జలాలతో నిండిపోయాయని, పంటలు పుష్కలంగా పండినవని రైతులు తెలిపారు.ఈ సంవత్సరం గోదావరిజలాలు రాక చెరువులలో కుంటలలో నీరు లేకుండా పోయాయని,భూగర్భ జలాలు కూడా అడుగంటి బావులు బోర్లలో నీరు లేక పొలాలన్ని ఎండిపోయాయని తెలిపారు. ఎండిపోయిన పంట పొలాల తీరును రైతులు తెలుపుతుంటే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చలించిపోయారు.పలువురు మహిళా రైతులు పంటలు ఎండిపోవడంతో తాము ఎలా జీవించాలని.. తమని ఆదుకునే వారు ఎవరని కేసీఆర్‌తో మొరపెట్టుకున్నారు. బీఆర్ఎస్ పాలనలో ఏప్రిల్, మే నెలలో కూడా చెరువులు అలుగులు పోసేవన్నారు.నేడు చూద్దాం అన్న కాలువలో చుక్క నీరు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వ్యవసాయ బావులకు కరెంటు కూడా సక్రమంగా రావడం లేదని రైతులు తెలిపారు. రైతుల గోస విన్న కేసీఆర్ ఎవరు అధైర్య పడొద్దన్నారు.రైతు సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం పాటుపడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి,శ్రీనివాస్‌గౌడ్, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్, సూర్యాపేట జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్‌రావు, కంచర్ల భూపాల్‌రెడ్డి,పల్లా రాజేశ్వర్ రెడ్డి, బడుగుల లింగయ్యయాదవ్, ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్,డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు,వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్,నియోజకవర్గ కార్మికవిభాగం నాయకులు గౌడిచర్ల సత్యనారాయణ,నియోజకవర్గపరిధిలోని జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

- మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల

నవతెలంగాణ-కోదాడరూరల్

మతసామరస్యానికి ప్రతీక అనే మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల అన్నారు.ఆదివారం మున్సిపాలిటీపరిధిలోని కొమరబండ గ్రామం 10వ వార్డులో మామిడి రామారావు దంపతులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.హిందూ, ముస్లిముల ఐక్యతకు నిదర్శనంగా ఇఫ్తార్ విందు నిలవడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మామిడి పద్మావతి, వంగవీటి రామారావు, జాన్‌మహ్మద్ ,మునీర్ , అబ్దుల్, నాగుల్, రఫీ,సీతయ్య కిట్టు , లక్ష్మీనారాయణ, గోపి తదితరులు పాల్గొన్నారు.



మరణంపై యేసుక్రీస్తు గెలిచిన విజయోత్సవమే ఈస్టర్ పునరుత్థానం

నవతెలంగాణ-చివ్వెంల

మున్సిపాలిటీలోని 4వ వార్డు ఖాశీంపేట నందు బేతెస్థ ప్రార్థన మందిరంలో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా ఈస్టర్ ఆరాధనా నిర్వహించి అనంతరం ప్రేమవిందు, స్వీట్స్,అరటి పండ్లు పంచిపెట్టి, కొంతమందికీ బాప్తిస్మం యిచ్చి మాట్లాడారు.మరణంపై యేసుక్రీస్తూ గెలిచిన విజయోత్సవంగా(పునరుత్థానాన్ని) క్రైస్తవులు ఈస్టర్ పండుగగా జరుపుకుంటారని తెలిపారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలలోని చర్చి లలో ఈస్టర్ ఆరాధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గం కరుణశ్రీ, కొమ్ము హోసన్నా, మీసాలతీతు,బుడిగె నాగరాజు,యడవెల్లి ఏసుపాదం, ఆదిమల్ల బాబు, మామిడి ఉపేందర్, రాజు, పేతురు, అబ్రాహాము,కిరణ్, దావీదు, భాస్కర్ పాల్గొన్నారు

బీఆర్ఎస్ పాలనలో తుంగతుర్తికి ఒరిగిందేమీ లేదు

- కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పరిపాలించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తుంగతుర్తి నియోజకవర్గానికి ఏమి చేశారో వివరించాలని కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.పార్లమెంట్ ఎన్నికల సమయంలో రైతులపై కపట ప్రేమ చూపిస్తూ పంట పొలాల పరిశీలించుడు బంద్ చేయాలన్నారు.మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డి హయాంలో రుద్రమదేవి చెరువుకు 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న బయన్న వాగు నుండి 7 కిలోమీటర్లు కాలువలు తవ్వారని,ఇంకా రెండు కిలోమీటర్ల పూర్తి చేస్తే నేడు రుద్రమచెరువులో నీళ్లు ఉండేవని,పదేళ్లు అధికారంలో ఉండి రెండు కిలోమీటర్ల కాలువలు పూర్తి చేయలేని మీరు అదే చెరువు కింద ఉన్న పంట పొలాలను సందర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.గతంలో ఎన్నికల సమయంలో రుద్రమ చెరువును రిజర్వాయర్ చేసి మూడున్నర టీఎంసీల నీళ్లు తెచ్చి నియోజకవర్గంలో సస్యశ్యామలం చేస్తామని చెప్పి,పాలన కాలంలో ఫామ్ హౌస్‌కే పరిమితమై నేడు మొసలి కన్నీరు పెట్టడం ఎందుకని ప్రశ్నించారు.బీఆర్ఎస్ పాలనలో తుంగతుర్తి నియోజకవర్గంలో భూదందాలు,ఇసుక రవాణా, ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం జరిగింది తప్ప అభివృద్ధి జరగలేదన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవదని, మళ్లీ అసెంబ్లీ ఎన్నికల నాటికి రాష్ట్రంలో పార్టీ కనుమరుగవ్వడం ఖాయమని జోస్యం చెప్పారు.





శ్రీ సీతారాముల విగ్రహాల ఊరేగింపు

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల పట్టణం తహసీల్దార్ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కోదండ రామాలయంలో ప్రతిష్ఠించనున్న నూతన విగ్రహాల ఊరేగింపు ఏప్రిల్ ఒకటి సోమవారం స్థానిక శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుండి ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని, ఈ ఊరేగింపులో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని శ్రీ కోదండ రామాలయం నిర్మాణ కమిటీ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.ఆలయంలో ప్రతిష్ఠించనున్న శ్రీ సీతారాముల లక్ష్మణ ఆంజనేయ, జయ, విజయ విగ్రహాల ఊరేగింపు చేయనున్నట్లు కమిటీ తెలిపారు.



పిల్లల చదువుల విషయంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

- ఎంఎస్ విద్యాసంస్థల సీఈఓ ఎస్ఎస్.రావు

నవతెలంగాణ-కోదాడరూరల్

పిల్లల చదువుల విషయంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని ఎమ్మెస్ విద్యాసంస్థల సీఈవో ఎస్ఎస్.రావు అన్నారు.ఆదివారం పట్టణంలో ఏఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ బీఎల్.నర్సింహారావు అధ్యక్షతన అక్షయ ఐఐటీ ఫౌండేషన్ స్కూల్ వార్షికోత్సవ,పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు ఘనంగా నిర్వహించి మాట్లాడారు.పిల్లల చదువుల విషయంలో ఉపాధ్యాయుల కంటే తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు.తల్లిదండ్రులు పిల్లల అభిరుచికి అనుగుణంగా వారిని ప్రోత్సహిస్తూ ఉండాలని, వారిని ఒత్తిడికి గురి చేయొద్దన్నారు.జీవితాన్ని మలుపు తిప్పేది పదవ తరగతి పూర్తయిన విద్య అని ,విద్యార్థులు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సలహాలతో ఇష్టమైన కోర్స్ ఎంచుకొని అనుకున్న లక్ష్యాలు చేరుకోవాలన్నారు.విద్యార్థుల క్రమశిక్షణ పట్ల ఎస్ఎస్.రావు యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాలలో నిర్వహించిన వివిధ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్‌ను ముఖ్యఅతిథి చేతి మీదుగా అందజేసి వారి తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.విద్యార్థులు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువుర్ని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలాజీ, శిరీష్ ఫాతిమా సత్యనారాయణ, రాజు, మౌనిక, లావణ్య కవిత , విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఘనంగా ఈస్టర్ వేడుకలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని నయానగర్ బాప్టిస్ట్ చర్చిలో ఈస్టర్ వేడుకలు పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.భక్తులు తెల్లవారుజామునే ఐదు గంటలకు భక్తిశ్రద్ధలతో గానాలాపన చేసి ప్రత్యేకమైన ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ యేసయ్య మాట్లాడుతూ యేసు ప్రభువు పునరుత్థానం సర్వమానవాళికి మంచిని కలిగించిందని ఆయనే లేవకపోతే నిరీక్షణ లేని ఇతరులవలే ఉండేదన్నారు.ఆయన పునరుత్తాన శక్తి వలన భక్తిలోనూ ప్రేమ,దయ, క్షమాపణ గుణం కలిగి ఉన్నామని భక్తులు ఆయన పునరుత్థాన బలము ద్వారా బలపడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బాప్టిస్ట్ సంఘం కోయర్ వారు ప్రత్యేకమైన గీతాలాపన చేసి ప్రజలను ఆధ్యాత్మికంగా బలపరిచారు.కూడి వచ్చిన భక్తులకు బ్రదర్ వీరస్వామి, బ్రదర్ శ్రావణ్ కుమార్, మాజీ ఎంపీటీసీనాగేశ్వరరావు, అల్పాహారంవిందు అందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యురాలు ఒంటెపాక జానకి ఏసయ్య, బొల్లి కొండ కోటయ్య, హెడ్‌కానిస్టేబుల్ జాన్, జగ్గు నాయక్ తబిత మౌనిక ,శారా జ్యోతి ,మోజస్, ఎస్ సునీత, ద్రాక్షావల్లి , శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.



లింగయ్య సేవలు మరువలేనివి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని గోవిందపురం కాలనీకి చెందిన లింగయ్య అనారోగ్యంతో ఆదివారం మరణించారు.ఆయన భౌతికకాయంపై జెండా కప్పి పూలమాలలేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఆయన చేసినపోరాటం మరువలేనిదన్నారు.పట్టణ అభివృద్ధిలో ఆయన ముందు ఉండేవారని ,ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లాఅధ్యక్షుడు జడ శ్రీనివాస్,నాయకులు ఎల్లావుల రమేశ్,జక్కుల రమేశ్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ప్రసాద్,జడ వెంకన్న, కుడితోటి స్వామి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

‘కేసీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి’

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేండ్ల అవినీతి పాలనతో పరిపాలించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తుంగతుర్తి ప్రజలకు రైతాంగానికి క్షమాపణ చెప్పాలని ఎస్సీ సెల్ తుంగతుర్తి మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్ డిమాండ్ చేశారు.ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రాజెక్టుల పేరుతో కోట్లాది రూపాయల ప్రజల సొమ్మును కొల్లగొట్టి ఎస్సారెస్పీ కాల్వ ఆయకట్టు ప్రజలను నిల్వునముంచిన నువ్వు ఏ మొహం పెట్టుకొని తుంగతుర్తికి వచ్చావని ప్రశ్నించారు.గతంలో రుద్రమ చెరువుతోపాటు వెంపటి గ్రామంలోని పెద్దచెరువును రిజర్వాయర్ చేస్తానని మాయ మాటలు చెప్పిన మీరు చూడాల్సింది ఎండిన పొలాలను కాదని,మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మూసి బిక్కేరు వాగులలో వేసిన రోడ్లనని ఎద్దేవాచేశారు.ఈ ప్రాంతంలో గత ఎమ్మెల్యే చేసిన ఇసుక దందాతో వాగుల్లో నీరు లేక కరువుతో అల్లాడుతున్నారని,దళిత బంధు పేరుతో ఈ ప్రాంత ప్రజలను మోసం చేసిన పాపం మీదేనన్నారు.రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదని మీరు చెప్పే మాయ మాటలు ప్రజలు నమ్మే యోచనలోలేరన్నారు.ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో ఒక్క స్థానాన్ని కూడా గెలవలేరని, రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగవ్వడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న (బీఎన్), అన్నారం మాజీ సర్పంచ్ మిట్టగడుపుల ఆనోక్, ఎస్సీసెల్ మండల ఉపాధ్యక్షులు మాచర్ల అనిల్, ప్రధాన కార్యదర్శి తడకమల్ల పరుశరామ్, మల్లేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం నిజాయితీగా పనిచేసిన గన్న అప్పయ్య

నవతెలంగాణ-చిలుకూరు

నీతి నిజాయితీగా కమ్యూనిస్టు పార్టీ కోసం పనిచేసిన వ్యక్తి గన్న అప్పయ్య అని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండలంలోని సీతారామపురం గ్రామానికి చెందిన కమ్యూనిస్టు ముద్దుబిడ్డ గన్న అప్పయ్య 14వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని మండలంలో అగ్ర భాగాన నిలబెట్టి ప్రజల కోసం అనేక ప్రజా పోరాటాలు నిర్వహించారన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు,దొడ్డ వెంకటయ్య, ఎస్‌కే. సహాయబలి, చేపూరి కొండలు, కస్తూరి సత్యం, ఆంజనేయులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
సోమవారం | ఏప్రిల్ 01, 2024 | www.navatelangana.com

ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడిగా కందుల నాగరాజు, కార్యదర్శిగా కాసుల నరేష్‌లు నిన్న జరిగిన మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల కేంద్రంలో ఆదివారం జిల్లా కార్యదర్శి వనం రాజు విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఆలేరు ప్రాంతంలో బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించాలని, విద్యార్థుల సమస్యలను పరిష్కారం కొరకు అహర్నిశలు ఈ కమిటీ కృషి చేయాలని ఆయన కోరారు. నూతన కమిటీని ఆయన ప్రకటించి, శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కమిటీలో మండల సహాయ కార్యదర్శి కంతి విక్రమ్, ఉపాధ్యక్షుడిగా కాముని ప్రణయ్, జి చందు, సాయిని కళ్యాణ్, కంతి రాజు, మచ్చ మల్లికార్జున్, గంధ మల్ల భువనచంద్ర, పుట్టల ప్రదీప్, పుట్టల శ్రీరామ్ కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

మాజీ మంత్రి మోత్కుపల్లిని కలిసిన చామల

నవతెలంగాణ-రాజాపేట



మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులును భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఆదివారం తన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తనకు మద్దతు పలికి గెలిపించాలని ఈ సందర్భంగా మోత్కుపల్లి నరసింహులను కోరారు. ప్రజలకు చామల కిరణ్ కుమార్ రెడ్డి లాంటి వ్యక్తి కావాలని నాపూర్తి మద్దతు ఎల్లవేళలా ఉంటుందని మోత్కుపల్లి చెప్పారు. యువకులు రాజకీయాల్లో రాణించాలని పేర్కొన్నారు.

ప్రజలు బుద్ధి చెప్పినా.. కేసీఆర్ తీరు మార్చుకోలేదు

- గతేడాది వర్షాలు తక్కువ కురవడంతోనే భూగర్భ జలాలు తగ్గాయి
- విలేకర్ల సమావేశంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



ప్రజలు బుద్ధి చెప్పినా.. కేసీఆర్ తీరు మార్చుకోలేదని, గత సంవత్సరం వర్షాలు తక్కువ పడటం వల్లే భూగర్భ జలాల్లో నీరు లేదని, అందువల్లనే పంటలు ఎండిపోయాయని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. కేసీఆర్ ఎండిన పంటల పరిశీలనపై జిల్లాల పర్యటన సందర్భంగా ఆదివారం గుట్టలో ఐలయ్య విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎన్నో పథకాలను అమలు చేశామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు అన్ని విధాలుగా పథకాలు అందిస్తూ దానితో పాటు విద్యుత్ అందిస్తున్నామన్నారు. గతంలో నువ్వు ఏమి చేయలేకనే నీకు బుద్ధి చెబితే ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని రైతుల పొలాలకు వెళ్తున్నావని కేసీఆర్‌ను ప్రశ్నించారు. కాళేశ్వరం అని చెప్పి లక్షల కోట్లు దండుకొని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసావని దుయ్య బట్టారు. తెలంగాణ ప్రజలు బిఆర్ స్ ను విస్మరించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తేస్తే ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తూ మళ్లీ రైతుల పొలాల్లోకి ఏ ముఖం పెట్టుకుని వెళ్తున్నావని మండిపడ్డారు. గత సంవత్సరం వర్షాలు తక్కువ పడటం వల్లే భూగర్భ జలాల్లో నిరు లేదని కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల కరువు రాలేదని. వర్షాలు లేక ప్రాజెక్టులన్నీ ఎండిపోయాయని తెలిపారు.రైతుల పొలాలు ఎండిపోవడం బాధాకరమే వారి గురించి కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. గత ఎలక్షన్స్ లో కెసిఆర్ ను ఫామ్ హౌస్ కు పరిమితం చేస్తే మళ్లీ ఎలక్షన్స్ వచ్చాయని పల్లెబాట పట్టావని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోటే రైతుల సంక్షేమ సాధ్యమవుతుందని వెల్లడించారు. కెసిఆర్ చిల్లర మల్లార మాటలు బంద్ చేసి ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి ప్రతిపక్ష పాత్రను సంక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి చీర శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)ది తటస్థ వైఖరే

- ప్రకటించిన ఆ పార్టీ మండల కమిటీ

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

ఎంపీపీ గుత్తా ఉమాదేవిపై నేడు నిర్వహించనున్న అవిశ్వాస తీర్మాణ బలనిరూపణలో సీపీఐ(ఎం) తటస్థ వైఖరిని ఆలంబించాలని మండల కమిటీ నిర్ణయించినట్లు ఆ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి, మండల కార్యదర్శి డోడ యాదిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జి శ్రీనివాసచారి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవిపై టీఆర్ఎస్ ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మాణం పెట్టేందుకు సీపీఐ(ఎం)తో ఎట్లాంటి సంప్రదింపులు జరగకుండా సొంతగానే నిర్ణయం తీసుకున్నారన్నారు. నేడు జరగనున్న అవిశ్వాస బల నిరూపణలో బీఆర్ఎస్‌కు సంఖ్యాపరంగా ఒకరు తక్కువ ఉండడంతో సిపిఐ(ఎం)ను బల రూపంలో పాల్గొనాలని టిఆర్ఎస్ కోరుతుందన్నారు. నేడు జరగనున్న బల నిరూపణలో సీపీఐ(ఎం) ఇటు కాంగ్రెస్ గాని అటు బీఆర్ఎస్‌కు కాని ఎవరికి మద్దతు ఇవ్వకుండా తటస్థంగా ఉండాలన్నదే మా పార్టీ మండల కమిటీ నిర్ణయం అన్నారు.



పశువులకు మేతగా మారిన పంటచేలు

- మండలంలో వెయ్యి ఎకరాల్లో ఎండిన పంట
- సర్వే చేసి నష్టపరిహారం అందించాలని రైతుల విజ్ఞప్తి

నవతెలంగాణ-రాజాపేట

మండలంలో రోజురోజుకు పంటల వేగంగా ఎండిపోతున్నాయి. ఎండిపోతున్న ఎకరాల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతూ వస్తోంది. పది రోజుల క్రితం 413 ఎకరాలు పంటలు ఎండిపోయాయని వ్యవసాయ అధికారిని మాధవి తెలుపగా, ప్రస్తుతం ఎండిపోయిన పంట దాదాపు 1000 ఎకరాలకు చేరుకున్నట్లు భావిస్తున్నారు. గోపాల చెరువు ప్రాంతం నుండి నరసాపురం శివారు వరకు దాదాపు 40 మంది రైతులు ఆరుగాలం శ్రమించి సేద్యం చేసిన దాదాపు 150 ఎకరాల వరి పంట మరో వారం రోజుల్లో కోతకొస్తుందనే సమయంలో నీరందక పంటలు ఎండిపోయాయి. వేగంగా భూగర్భజాలాలు అడుగంటి కాకపోవడంతో 600 ఫీట్లకు పైగా లోతులో నీరు పడిపోయింది. దీంతో బోర్లు ఎండిపోవడంతో సాగునీటి సమస్య తీవ్రమైపోయింది. ప్రభుత్వం వెంటనే స్పందించి పూర్తిస్థాయిలో సర్వే జరిపి ఎండిపోయిన పంటలకు రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని పలువురు కోరారు.

మరుగుదొడ్ల బాటలో అక్రమంగా మడిగ నిర్మాణం

నవతెలంగాణ-రామన్నపేట



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ వెంట 15 సంవత్సరాల క్రితం టెండర్ వేయగా టెండర్ దారులు మడిగలను నిర్మించుకొని, అద్దెలు చెల్లిస్తూ వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఐదు మడిగల తర్వాత మెట్ల కోసం నాలుగు చోట్ల ఖాళీ ప్రదేశాన్ని వదిలారు. బస్టాండుకు ఎదురుగా ఉన్న మెట్ల కోసం వదిలిన ఖాళీ ప్రదేశాల నుండి లోపటి భాగంలో మరుగుదొడ్లను, స్నానపు గదులను రెండు సంవత్సరాల క్రితం ప్రజల సౌకర్యార్థం నిర్మించారు. అంతా బాగానే ఉంది. ఆ మరుగుదొడ్ల నిర్వాహకుడు మెట్ల కోసం వదిలిన ఖాళీ ప్రదేశంలో టెండర్ లేకుండా, వైద్య విధాన పరిషత్ అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా స్థానిక ప్రజలకు కనిపించకుండా రాత్రి వేళల్లో రహస్యంగా సెట్టర్ వేసి మడిగెను నిర్మించారు. ఈ సమాచారాన్ని స్థానికులు కొందరు స్థానిక ఆసుపత్రి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆస్పత్రి మడిగల అద్దె బకాయిలే వసూలు చెయ్యని అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమించి మడిగే కడితే పట్టించుకుంటారా అని ప్రజలు ప్రశ్నిస్తూ చర్చించుకుంటున్నారు. ఆనాడు మరుగుదొడ్లను నిర్మిస్తున్న సందర్భంలోనూ ప్రజలు చుట్టుపక్కల వ్యాపారులు ఆసుపత్రి ఆవరణలో మరుగుదొడ్ల నిర్మాణాన్ని వ్యతిరేకించిన పట్టించుకోకుండా నిర్మించారనే ఆరోపణలు ఉన్నాయి. మరుగుదొడ్లకు కావలసిన విద్యుత్తును కూడా ఆసుపత్రి నుంచే వాడుకుంటున్నారన్నది కొసమెరుపు.

మండల స్థాయి క్రికెట్ బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండల పరిధిలోని అరూరు గ్రామంలో ఏఐవైఎఫ్ వలిగొండ మండల సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 93వ వర్థంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన క్రీడోత్సవాల ముగింపు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం సుద్దాల సాయికుమార్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ ప్రదానోత్సవ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధర్మేంద్ర, సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ముఖ్య అతిథిలుగా హాజరై క్రికెట్ పోటీల్లో గెలుపొందిన లింగరాజుపల్లి క్రికెట్ టీంకి మొదటి బహుమతి, అరూర్ టీంకు రెండవ బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ధర్మేంద్ర మాట్లాడుతూ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం పూర్తిగా అవసరమని, గ్రామీణ స్థాయి నుండే క్రీడలను ప్రోత్సహించి అధిక నిధులు కేటాయించాలన్నారు.ప్రస్తుత సమాజంలో యువత, విద్యార్థులు కేవలం పుస్తకాలకు మాత్రమే పరిమితమైన సమయంలో, యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఏఐవైఎఫ్ క్రీడలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలె పాక యాదయ్య, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పెరబోయిన మహేందర్,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బబ్బురి శ్రీధర్, నాయకులు మేడి దేవేందర్, మారుపాక వెంకటేష్,ఎం.డి నయీమ్, బహుమతి దాత చిలకమర్రి నారాయణ, దుప్పల్లి జావిద్, జక్కిడి శ్రీనివాసరెడ్డి, రవ్వ శివ, జోలం మల్లేష్, మహేష్, మెట్టు సంతోష్, మారుపాక లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

విరిగిన పట్టా.. తప్పిన పెనుప్రమాదం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రైల్వే పట్టా జాయింట్‌లో విరగడాన్ని గుర్తించడంతో తప్పిన పెను ప్రమాదం తప్పింది. వివరాల్లో కెళితే.. ఆలేరు రైల్వే స్టేషన్లో, రైల్వే మెయిన్ డౌన్ లైన్ 262/16 మైలురాయి మధ్యలో జాయింట్ వద్ద పట్టా విరగగా కృష్ణ ఎక్స్ప్రెస్ ఆలేరు స్టేషన్లో ఆగి వెళ్తున్న క్రమంలో వస్తున్న అతిపెద్ద శబ్దాన్ని గుర్తించి రైల్వే గార్డు, స్థానిక స్టేషన్ మాస్టర్‌కు సమాచారం అందించడంతో విరిగిన పట్టాని తొలగించి నూతన పట్టాను ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ నుండి తిరుపతి వెళ్లే కృష్ణ ఎక్స్ప్రెస్ రైలు ఆలేరు రైల్వేస్టేషన్లో ఆగి వెళ్తున్న క్రమంలో అందులో ఉన్న ప్రయాణికులు విచిత్రమైన శబ్దం వస్తుందని మొదలు గుర్తించి గార్డుకు సమాచారం అందించారు. ఆ తర్వాత సికింద్రాబాద్ నుండి గుంటూరు వెళుతున్న ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ దాదాపు 30 నిమిషాలు రైల్వే స్టేషన్‌లో నిలిపివేశారు. నూతన పట్టా అమర్చిన అనంతరం రైలు యధావిధిగా వెళ్ళిపోయింది.



ఘనంగా ఈస్టర్ పర్వదిన వేడుకలు

నవతెలంగాణ-అడ్డగూడూర్

మండల పరిధిలోని వెల్దేవి గ్రామంలో ఆదివారం ప్రేయర్ పవర్ చర్చిలో మాజీ సర్పంచ్, ప్రేయర్ పవర్ చర్చి పాస్టర్ పిల్లి శ్రీకళ సుందర్ ఈస్టర్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ, మానవాళి సంక్షేమం కోసం యేసు క్రీస్తు పునరుద్ధరణ పొందిన పవిత్రమైన ఈస్టర్ పర్వదినం క్రైస్తవ సోదరీ సోదరీమణులందరికీ ప్రేయర్ పవర్ చర్చిలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం సంఘ సభ్యులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.



బొందుగులలో బీర్ల ఫౌండేషన్ సాయం అందజేత

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని బొందుగుల గ్రామంలో పొన్నేమైనా బాలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో ఆదివారం 50 కిలోల సన్న బియ్యం సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర బాలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బాల్ద శ్రీకాంత్, గవ్వల సిద్దేశ్వర్, శ్రీనివాస్, దోరగొల్ల నాగులు, తదితరులు పాల్గొన్నారు.

ఐదుతరాల కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని ఆందోల్ మైసమ్మ దేవాలయం వద్ద చౌటుప్పల్‌కి చెందిన చింతల రామచంద్ర రెడ్డి రాధమ్మ దంపతుల కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కుమారుడు చింతల యాదిరెడ్డి లక్ష్మమ్మ దంపతుల కుటుంబం 5 తరాల కుటుంబ సభ్యులు సుమారు 30 సంవత్సరాల తర్వాత ఆదివారం ఆత్మీయ కలయిక ఘనంగా జరుపుకున్నారు. మనమల్లు మనవరాలు మునిమనుమలు ముని మనవరాలు అంత కలసి కుటుంబ సభ్యులు సుమారు 150 మంది ఆత్మీయంగా పలకరించుకో వడం జరిగినది. ఉమ్మడి కుటుంబ సభ్యులు ఎంతో సంతోషంగా వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు కోడలు లక్ష్మమ్మ మరియు కూతురు మరి అల్లుళ్ళు మన వాళ్ళు మనవరాలు అందరూ ఎంతో సంతోషంగా ఆడి పాడి గడిపారు.



రంజాన్ తోఫా పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి

రంజాన్ మాసం సందర్భంగా మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో నిరుపేద ముస్లిం మైనారిటీలకు ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో రూ.2 లక్షల విలువ చేసే నిత్యావసర సరుకులను భువనగిరి పట్టణంలోని స్థానిక ఇస్లాంపూర మసీద్ వద్ద పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరంలాగా మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ చైర్మన్ నదీమ్ ఖాన్ సౌజన్యంతో నిరుపేద, ముస్లిం మైనారిటీ లకు రెండు లక్షల రూపాయలు విలువ చేసే నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. సరుకులు, అందుకున్న నిరుపేద లు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి మాకు మేరాజ్ గ్రూప్ వారు సరుకులు అందిస్తు న్నారని వాటితో మేము మా పిల్లలు హాయిగా రంజాన్ పండుగ జరుపుకుంటున్న మని తెలిపారు. నదీమ్ ఖాన్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ వెల్ఫర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎండీ ఇస్తియాక్ అహ్మద్, కార్యదర్శి షానూర్ కోశాధికారి, రషీద్, సహాయ కార్యదర్శి,జిలాని,మసీద్ కమిటి సభ్యులు అసద్ సహబ్ గౌరీ, గయాజ్, సిరాజ్, ఆదిల్ షకీల్, రెయ్యాన్, మొఖ్తర్ షేఖ్ జిలాని, పాల్గొన్నారు.

భువనగిరిలో కేసీఆర్‌కు ఘనస్వాగతం

- స్వాగతం పలికిన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు



నవతెలంగాణ- భువనగిరి

ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎండిన పంట పొలాలను పరిశీలించేందుకు బయలుదేరిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఫైళ్ల శేఖర్ రెడ్డి, పూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిలు స్థానిక జగదేకపూర్ చౌరస్తా వద్ద ఘన స్వాగతం పలికారు. ఆదివారం కెసిఆర్ ఫామ్ హౌస్ నుండి బయలుదేరి తుర్కపల్లి మండలం మీదుగా భువనగిరికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కెసిఆర్ నాయకులకు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-రాజాపేట



రాజపేటకు చెందిన నమిలే మచ్చేందర్, విజయ్ కుమార్‌ల ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఆదివారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని ఫోటోలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాజపేట మండలం పాముకుంట గ్రామ కాంగ్రెస్ నాయకుడు కొలిపాక వెంకట్ నర్స్ కూతురు వివాహం ఆదివారం జరగగా హాజరైన నూతన దంపతులను ఆశీర్వదించారు. మండల నాయకులు బత్తిని పాండు, రంగ నరేష్, మాజీ సర్పంచ్ రంగ వీరస్వామి, ఎండి షరీఫ్, జూనియర్ షరీఫ్‌పాల్గొన్నారు.

గీత కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని వినతి



నవతెలంగాణ-రామన్నపేట

రాష్ట్రవ్యాప్తంగా గీత ఉత్తిదారులు గీత కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తెచ్చి పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆల్ ఇండియా సర్వాయి పాపన్న యువ సేనజాతీయ అధ్యక్షులు కప్పల(పరిటాల) రవికుమార్ గౌడ్ ఆదివారం సిపిఐ శాసనసభ పక్ష నేత కూనమనేని సాంబశివరావుకు హైదరాబాద్ లో కలుసుకొని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో సుమారు 45 నుండి 50 లక్షల జనాభా కలిగిన గౌడ గుటుంబాలలో సుమారు ఐదు మంది గీత కార్మికులు ప్రత్యక్షంగా, పరోక్షంగా గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇట్టి క్రమంలో ఏటా సుమారు 100 మంది గీత వృత్తి పనిలో తాటి చెట్లపై నుండి కిందపడి మరణిస్తున్నారన్నారు. వీరి కుటుంబాలు ఇంటి పెద్దను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో జీవనం కొనసాగిస్తున్నాయన్నారు. బాధిత కుటుంబాలకు తక్షణమే మరణించిన కుటుంబాలకు ఆబ్కారి శాఖ ద్వారా 15 లక్షల రూపాయలు, శాశ్వత వికలాంగులైన బాధితులకు ఐదు లక్షల ఎక్షియా 30 రోజులలో అందించాలాన్నారు. దహన సంస్కరణ 50000 రూపాయలు అన్నారు. ప్రతి గ్రామంలో ఈత తాటి చెట్లు పెంచుకోవడానికి స్థలం కేటాయించాలన్నారు. పెన్షన్ 5000 పెంచాలని, ట్యాంక్ బండ్ పై మా ఆత్మగౌరవ ప్రతీక సర్వాయి పాపన్న కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు.

ప్రజల ఎజెండాను మేనిఫెస్టోలో చేర్చండి

- ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యకు 'ప్రజల ఎజెండా-2024' అందజేత

నవతెలంగాణ-భువనగిరి



ప్రజల ఎజెండా-2024ని మేనిఫెస్టోలో పెట్టాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బూర నర్సయ్యకు, పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్‌లకు ఆక్షన్ఎయిడ్ హ్యూమన్ రైట్స్ డిఫెండర్ సురుపంగ శివలింగం ప్రజా ఎజెండా-2024 ప్రతులను అందజేశారు. ఆదివారం యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఎంపీ అభ్యర్థి బూరనర్సయ్య గౌడ్‌ను కలిసి మాట్లాడారు. ప్రజల ఏజెండా-2024 ని పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అందరు అభ్యర్థులకు మరియు అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులకు అందజేస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకాన్ని సమగ్రవంతంగా అమలుచేయాలని, డొమెస్టిక్ వర్కర్ల సంక్షేమానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, విద్యా, ఉపాది అవకాశాలు మెరుగుపరచలాని తదనుగూనంగ బడ్జెట్లో నిధులు కేటాయించాలని అదేవిధంగా దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని తీసుకురావాలని, పిల్లలు మరియు మహిళల సంక్షేమం, అభివృద్ధికి నూతన పాలసీలు రూపొందించాలని, వ్యవసాయ రంగంలో గతంలో మాదిరిగా సబ్సిడీ పథకాలు కొనసాగించాలన్నారు. నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులు ప్రభుత్వమే సరఫరా చేయాలని, అన్ని పంటలకు కనీస మద్దతు ధరను ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలుచేయాలని కోరారు. స్థానికంగా నిర్మాణంలో ఉన్న ఎయిమ్స్ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్యసేవలు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుతోపాటు తదితర ప్రజల ఆకాంక్షలకు మేనిఫెస్టోలో హామీ ఇవ్వాలని కోరారు.ఇందుకు బూర నర్సయ్య మాట్లాడుతూ తప్పకుండా ప్రజల ఆకాంక్షలను పరిగణలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర జిల్లా నాయకులు దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, పట్టణ అధ్యక్షులు బలరాం, కౌన్సిలర్ నలమాస వెంకటేష్, జిల్లా నాయకులు బర్రె కోటేష్, ఉన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల పరిధిలోని గుండ్ల గూడెం గ్రామంలోని సిఎస్ఐ పాఠశాల ఆవరణలో 1992-1993 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళన కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు హాజరై మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత పదవుల్లో స్థిరపడడం ఆనందంగా ఉందన్నారు. ఆనాటి విద్యాబుద్ధలే ఈనాడు విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచాయని అన్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గురువుల తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఆనాటి గురువుల బోధన ఈరోజు ఉన్నత స్థితికి చేర్చడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కిష్టం అనిల్, కే వెంకటరెడ్డి, జి అంజిరెడ్డి, జి మాధవరెడ్డి, సిహెచ్ వెంకటేశ్వరరావు, సిహెచ్ వేణు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ వేడుక

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మున్సిపాలిటీ రామాపురం చర్చిలో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు మరణం గెలిచిన మృత్యుంజయుని వేడుక మహోత్సవను క్రైస్తవ సహోదరీ సహోదరులు రాత్రి 11గంటల నుండి మూడు గంటల వరకు ఈస్టర్ పండగ కార్యక్రమాలను భక్తి ప్రపత్తులతో కొనియాడారు. విచారణ గురువులు ఫాదర్ సాగర్ రాజ్ ఈస్టర్ గురించి మాట్లాడుతూ సకల మానవాళి పాపాల కొరకు కలవరి గిరిలో మరణించిన క్రీస్తు తను మరణించిన మూడో నాడు తిరిగి లేస్తానని చెప్పినట్లుగానే మరల సజీవుడుగా తిరిగివచ్చి అపోస్తులలకు కనిపించి పవిత్రాత్మ శక్తి ద్వారా సువార్తను ప్రకటించాలని సకలజనులు శాంతియుత మార్గంలో సోదర భావంతో కలిసి మెలిసి జీవించాలని సూచించారు. ఇట్టి పూజా కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతమల సైదులు, పాశం లూకాస్ ,వేముల వినోద్ ,పోకబత్తిని శేఖర్,గండమల్ల పాపయ్య పసల భర్తలోం, కొమ్మారెడ్డిప్రకాష్ రెడ్డి కొదమగుండ్ల బాలస్వామి పాశం పండు,కొదమగుండ్ల శ్రీను,వేముల రవి, వేముల రాంబాబు, పోకబత్తిని బాలస్వామి, వేములలూర్దు పాల్గొన్నారు.

వడ్లు అపహరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండలపరిధిలోని అక్కెనపల్లి గ్రామంలో శనివారం రాత్రి అమ్మకం కోసం తీసుకొచ్చిన వరిధాన్యాన్ని గ్రామానికి చెందిన గాయం నరేందర్‌రెడ్డి వడ్లనుకొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు అపహరించిన సంఘటన చోటుచేసుకుంది. రైతు తన పొలంలో పండించిన వరిధాన్యాన్ని అమ్మకం కోసం ఐకెపి కేంద్రాన్ని తరలించారు.భారీ మొత్తంలో ఉన్న వడ్డరాసిలో కొంతమంది దుండగులు టాటాఏసీ లాంటి వాహనాన్ని తీసుకుని వచ్చి 15 క్వింటాళ్లకు పైగా వడ్లను దొంగలించిన సంఘటన చోటుచేసుకుందని రైతు గాయం నరేందర్‌రెడ్డి 'నవతెలంగాణ'తో పేర్కొన్నారు. వడ్లు అపహరించిన సంఘటన విషయం తెలియడంతో ఆ గ్రామ మాజీ సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్ సంఘటనాస్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు.స్థానిక పోలీసులకు సమాచారమిచ్చారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

ఆకట్టుకుంటున్న నాటక పోటీలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్తంగా నిర్వహించు నాటక పోటీలలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని హౌసింగ్ బోర్డ్ శ్రీ వెంకటేశ్వర దేవాలయ చైర్మెన్ సూదిని వెంకటరెడ్డి, సీనియర్ అడ్వకేట్ చిరుమర్రి రఘు రామారావు, బీజేపీ నాయకులు చిలుకూరు శ్యాంలు నాటకములను ప్రారంభించారు. ఆదివారం నాటకంలో ఉదయం 11 గంటలకు మయూరి ఆర్ట్స్ క్రియేషన్స్ వరంగల్ లిఉన్నది ఒక్కటే జీవితంలి అద్భుతంగా ప్రదర్శించారు.

నాటిక సారాంశం..

భార్యని అనుమానించడం వల్ల జరిగే పరిస్థితులు, ఆ కుటుంబం యొక్క పెద్దలు ఈ సమాజం ఎన్ని ఇబ్బందులు పడుతుందో కళ్ళకు కట్టినట్టుగా ప్రదర్శించారు. ప్రేక్షకులు చప్పట్లతో నటులను మరింతగా ప్రోత్సహించారు. మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాద్ లినడత(క)లి సాంఘిక నాటకాన్ని అద్భుతంగా ప్రదర్శించారు. ఒక చెత్త బుట్టలో దొరికిన అనాథ బాలికను ఒక సామాజిక సేవకుడు పెంచి పెద్ద చేసి మిస్ వరల్డ్‌గా ఎదిగి భారతదేశానికి తీసుకువచ్చిన గొప్ప పేరును ప్రశంసించారు. అదేవిధంగా ఒక బ్రోకర్ హాస్పిటల్ వారితో అనుకూలంగా ఉంటూ కిడ్నీలను అమ్ముకుంటూ అవయవాల వ్యాపారం చేస్తూ జైల్ జీవితం అనుభవించి తిరిగి తన తప్పులను తెలుసుకొని చక్కటి జీవితాన్ని మసులుకునే విధానం కళ్ళకు కట్టినట్టుగా చూపించారు. నటీనటులందరూ కూడా పోటాపోటీగా నటించారు. ప్రేక్షకులు నాటకాలను తిలకించి మిర్యాలగూడలో ఇంత చక్కటి నాటకాలను అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మిర్యాలగూడ సంస్కృతిక కళా కేంద్రానికి అభినందనలు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2గం.లకు యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ కాకినాడ లిమహావీర బభ్రువాహన పద్య నాటకం అద్భుతంగా ప్రదర్శించారు. తర్వాత సాయంత్రం 6 గంటలకు తెలంగాణ డ్రిమెటిక్ అసోసియేషన్ వరంగల్ లిమహారాణి రుద్రమదేవిలి పద్య నాటకాన్ని అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు బోయినపల్లి భుజంగరావు, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ కోశాధికారి పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పరిమి రామావతారం, ప్రచార కార్యదర్శి మామిడాల ఉపేందర్ ,వెంకట్, శ్రీనివాసరావు, సాయి జీ, బాబురావు, సంస్కృత కళా కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.



చిన్నారుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేయండి

- మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

నవతెలంగాణ-నకిరేకల్

చిన్నారుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం రాత్రి స్థానిక మినీ స్టేడియంలో శాస్త్ర పాఠశాల నాలుగో వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బు సంపాదనేధ్యేయంగా కాకుండా విద్యను పలువురికి ఉచితంగా అందించాలని సూచించారు.శాస్త్ర పాఠశాల చైర్మెన్ ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.తమ పాఠశాల ఉపాధ్యాయులు అంకితభావంతో విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి జబర్దస్త్ హైపర్ ఆది టీమ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువుర్ని ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, పాఠశాల డైరెక్టర్ సరితరెడ్డి, పాఠశాల ఏడీ నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

2న సీపీఐ(ఎం) మునుగోడు నియోజకవర్గ స్థాయి సమావేశం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

ఈనెల 2న చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో గట్టు శ్రీరాములు ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే సీపీఐఎం మునుగోడు నియోజకవర్గస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి కోరారు ఆదివారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో నిబద్ధతతో నిజాయితీగా పనిచేస్తున్న సిపిఎం అభ్యర్థి ఎండి జాంగిర్ విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రజల సమస్యలే యజెండగా తీసుకొని నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీని ఆదరించాలని కోరారు తెలంగాణలో ఈరోజు రాజకీయాలు అధికారంలో ఉన్న పార్టీ ప్రతిపక్ష పార్టీలు ప్రజల సమస్యలను పక్కనపెట్టి ప్రజలకు సినిమా చూపిస్తున్నాయన్నారు.గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిందని ప్రతిపక్షం మీద నెపం పెడుతూ సంక్షేమ పథకాలను రైతు బంధు,రుణమాఫీ అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తూ న్నది అన్నారు అదేవిధంగా ప్రస్తుత ప్రతిపక్షం కరువు మీ వల్లనే వచ్చిందని పాలక ప్రభుత్వాలు ఒకరిపై ఒక్కరు పై నెపం పెడుతూ వీరిద్దరూ కలిసి ప్రజలను అయోమయాన్ని గురి చేస్తున్నారు రాజకీయాల్లో స్థిరమైన ఆలోచన లేకుండా సిద్ధాంత ప్రాతిపదికన పనిచేసే నాయకులు లేకుండా ఫవర్ పాలిటిక్స్ కు అధిక అధికారమే పరమావధిగా ఊసరవెల్లిలాగా రంగులు మారుస్తూ ఉన్నారు.వీరి మాటలు మీరు రంగులు మార్చే స్థితిని చూస్తే ప్రజలు విసుగెత్తిపోతున్నారన్నారు.అధికార ప్రతిపక్ష పార్టీలు ఇలా ఒకరినొకరు విమర్శించుకుంటే సందులో సడేమియాలాగా బీజేపీ తన మతోన్మాద భావజాలంతో ప్రజల మధ్యన అనైక్యతను సృష్టించి తెలంగాణలో బలపడాలని అధికారంలోకి రావాలని ప్రజలను భ్రమలో ముంచే ప్రయత్నం చేస్తుందన్నారు.ఈ ప్రయత్నాన్ని తిప్పి కొట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో చౌటుప్పల్ రూరల్ మండల కార్యదర్శి గంగదేవి సైదులు, మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహ,జిల్లా కమిటీ సభ్యులు గురు కృష్ణారెడ్డి, ఎండి పాషా, గుంటుజు శ్రీనివాసచారి, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం మహిళా జిల్లా కన్వీనర్‌గా ఊర్మిళ

నవతెలంగాణ-మిర్యాలగూడ



నకిరేకల్ పట్టణంలో జరిగిన తెలంగాణ రైతు సంఘం మహిళా జిల్లా సదస్సులో జిల్లా మహిళా కన్వీనర్‌గా కంచర్ల ఊర్మిళని రాష్ట్ర సదస్సు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ కంచర్ల ఊర్మిళ మాట్లాడుతూ వ్యవసాయ మహిళలు ఇంటి పనులతోపాటు ఎంతో కష్టంతో కూడిన విత్తడం,నాటు పెట్టడం, కలుపుతీత,అంతరకృషి, వంటకోత, పంట నూర్పిడి, వ్యవసాయోత్పత్తుల శుద్ధి, వంట చెరుకు సేకరణ, పశు పోషణ, నీటిని తెచ్చే పని, ఇంటి పరిశుభ్రత, వంట, పిల్లల పోషణ, గృహ నిర్వాహణ, పాడి పశువుల పోషణ, వ్యవసాయ సంబంధిత రంగాలలో పని చేస్తున్నారని తెలిపారు భౌతికంగా, మానసికంగా, వీరు అలసిపోతూ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని,ఈ పనులను నిర్వహించడంలో మార్పు లేకుండా తరతరాలుగా కొనసాగుతున్న పరిస్థితులని చెప్పవచ్చు అన్నారు. ఈ పనులు చేసేటప్పుడు వీరు తమ శరీర అవయవాల్ని ఉపయోగిస్తున్న విధానం వీరి పనిభారాన్ని పెంచుతుందని, వీరి కండరాలు, ఎముకలు, సమస్యల్ని ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. ఇది వీరి పని సామర్థ్యాన్ని బాగా తగ్గిస్తుందని పేర్కొన్నారు. అందువల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రత్యేక పనిముట్లను, యంత్రాలను గ్రామీణ మహిళలకు అందుబాటులోకి తెచ్చేలా ప్రత్యేక పథకాన్ని తీసుకో రావాలన్నారు. దానికి కావాల్సిన నిధులను వేరుగా రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పరిష్కారం కోసం, కేంద్ర ప్రభుత్వము అవలంబిస్తున్నటువంటి రైతు వ్యతిరేక విధానాలపై మహిళ రైతులను సమీకరించి రైతు ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఎండిపోతున్న పంట పొలాలకు తక్షణం ఎకరానికి 30 వేలు నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆమె నియామకం పై తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు.

ఎండిపోయింది ఎస్సారెస్పీ కాల్వ కాదు..బీఆర్ఎస్ పార్టీ

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-అర్వపల్లి



ఎస్సారెస్పీ కాలువ కాదు..నీ బీఆర్ఎస్ పార్టీ అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.మాజీ ముఖ్యమంత్రి ,బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు తుంగతుర్తి నియోజకవర్గంలో ఎస్సారెస్ ఒక నీళ్ల రావడంలేదని పంట పొలాలు ఎండిపోయాయని పేరుతో తన పార్టీని రక్షించుకోవడం కోసం సుడిగాలి పర్యటన చేశారన్నారు.కేసీఆర్ పంట పొలాలకు వెళ్లి నీళ్లు వస్తున్నాయా రావడం లేదా అనే విషయం కూడా ఏ ఒక్క రైతును అడిగి తెలుసుకోలేదన్నారు.ఎస్సారెస్పీ కాలువకు పంట పొలాలకు ప్రభుత్వం నేడు తుంగతుర్తి నియోజకవర్గంలో నీటిని అందజేస్తుందన్నారు. కోటి ఎకరాల పేరుతో కాలేశ్వరం నీ లేకుండా చేసిన ఘనత ఆయనదన్నారు. మిషన్ కాకతీయతో 2014లో ప్రజలకు నీరందించకున్నా ఓట్లు వేశారని తిరిగి ఆయన నమ్మే పరిస్థితులు లేమని ప్రజలు తన గెలుపుతోనే నిరూపించారన్నారు.ఎంపీ ఎలక్షన్లలో గెలిచేది కూడా కాంగ్రెస్సేనన్నారు.రైతులకు తెలంగాణ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమన్నారు. అందుకు అందుకున్నంగా విధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలోనే ఐదు రూపాయలే గ్యాస్ సబ్సిడీని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉచిత విద్యుత్ సౌకర్యం, రైతుబంధును కూడా కల్పించిందన్నారు. తుంగతుర్తిని గత పాలకులు ఎక్కడ అభివృద్ధి చేసి చూపారో తెలియజేయాలన్నారు.గత యాసంగిసీజన్‌లో రైతులు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని అందించకపోగా కనీసం పరామర్శన కూడా చేయని ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు.ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీరందిస్తుంటే అందించడం లేదని ఓట్ల కోసం, తిరిగి గెలుపు కోసం ఆరాటపడుతున్నారన్నారు.తుంగతుర్తి నియోజకవర్గంలో గెలిచేది కాంగ్రెస్,అటు కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్సేనన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధరూరి యోగానందాచార్యులు, అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్, సామా అభిశేఖర్ రెడ్డి, ఇందుర్తి కర్నాకర్‌రెడ్డి, శిగ నజీర్, జీడి వీరస్వామి, నిద్ర సంపత్, దర్శనం కృష్ణమూర్తి, వెంకట్‌రెడ్డి,జనార్దన్ పాల్గొన్నారు



ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-దామరచర్ల

దామరచర్ల మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంలో డాక్టర్స్ అందుబాటులో లేకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. సిబ్బందిపై కూడా అయన మండి పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాల్సిన వైద్యులు అందుబాటులో వుండకపోవడం దారుణం అన్నారు.ఈ పరిస్థితులలో ప్రజలు వైద్యం కోసం పట్టణంలోని ఆసుపత్రికి వెళ్ళడానికి సమయం పడుతుందని చెప్పారు. ఆలోగా నష్టం జరిగితే పరిస్థితి ఏంటన్నారు. వైద్యులు అందుబాటులో లేకపోతే ప్రజలు ఇబ్బంది పడతారని తెలియదా అన్నారు. ఇప్పటికైనా వైఖరిని మార్చుకోవాలని చెప్పారు. లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యం కక్కుతున్న రైస్ మిల్లులను మూసివేయాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో జాన్ పహాడ్ రోడ్డులో కాలుష్యం కక్కుతున్న రాఘవేంద్ర, శ్రీ మల్లికార్జున రైస్ మిల్లులను తక్షణమే మూసివేయాలని మిల్లుల పక్కన ఉన్న కాలనీవాసులు డిమాండ్ చేశారు. మిల్లుల నుండి వెలువడే దుమ్ము, ధూళి, పొగతో పాటు దుర్గంధపు వాసన ఇళ్లలోకి వస్తున్నందున భరించలేకుండా ఉన్నామని కాలనీవాసులు ఆదివారం రైస్ మిల్లుల ముందు ధర్నా చేశారు. రైస్ మిల్లుల నుండి వెలువడే కాలుష్యంతో రోగాలు వచ్చి ఆస్పత్రి పాలవుతున్నామన్నారు. గతంలో ఈ రైస్ మిల్లుల నుండి దమ్ము, ధూళి, దుర్గంధం వస్తుందని, మిల్లులయాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాపోయారు.ప్రజా ఆరోగ్యానికి నష్టం కలిగిస్తున్న రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.శ్రీ మల్లికార్జున రైస్‌మిల్లు జాన్‌పహాడ్ రోడ్డుకు పక్కన ఉండడం వల్ల మిల్లు నుండి వచ్చే దుమ్ము, ధూళి రోడ్డుపై వెళ్లే వాహనదారుల కళ్ళల్లో పడి ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయన్నారు. ధర్నా చేస్తున్న మహిళలపై మిల్లుల యాజమాన్యం దౌర్జన్యం చేయటం దారుణమన్నారు.ఈ కార్యక్రమంలో ఆకారపు వెంకటేశ్వర్లు, చేపూరి మాలాద్రి, ప్రభాకర్‌రెడ్డి,గడ్డం సతీష్‌రెడ్డి, తాడోజు శ్రీనివాసులు, ప్రభాకర్‌రెడ్డి, రమణమ్మ, సరిత, నందిని, గడ్డం మమత, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్, జిల్లా కమిటీ సభ్యుడు వాసపల్లయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, పీవైఎల్ జిల్లా నాయకుడు వాస కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.





ఎండిపోతున్న కోదాడ పెద్దచెరువు

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ పెద్ద చెరువు మండుతున్న ఎండలకు వేసవి తాపానికి తట్టుకోలేక ఎండిపోతుంది. దీంతో పట్టణం చుట్టుపక్కల అన్ని గ్రామాలలో కరువు ఛాయలు అలుముకుంటున్నాయి.ఇప్పటికే భూగర్భ జలం లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఎంత కరువు వచ్చినా కోదాడ పెద్ద చెరువు ఎండిపోదు కానీ ఈసారి నీరు తగ్గిపోవడంతో ప్రజలు ఒకింత ఆందోళన కు గురవుతున్నారు. పట్టణ ప్రజలకు మున్సిపాలిటీ నుండి వచ్చే నీరు రెండు రోజులకు ఒకసారి ఒక గంట మాత్రమే ఇస్తున్నారు. ప్రస్తుతం సమయం తగ్గించి తక్కువ ప్రెషర్ తో వదలడంతో పట్టణంలో మంచినీటి కొరతా ఏర్పడిందని పట్టణవాసులు తెలుపుతున్నారు. అంతేకాకుండా మిషన్ భగీరథ నీరు అంతంత మాత్రమే వస్తున్నాయని సిబ్బంది తెలుపుతున్నారు.ఇది ఇలా ఉంటే అక్రమార్కులు చెరువుశిఖం భూమిని ఆక్రమణ చేస్తున్నారు.ఈ భూమిలో చెత్తాచెదారం మట్టి కుప్పలు పోసి చదును చేస్తున్నారు.ఇదే స్థలంలో గతంలో కొంతమంది డబ్బా కోట్లు వేయడానికి ప్రయత్నించారు.మున్సిపల్ ఇరిగేషన్ అధికారులు చొరవ తీసుకొని ఇక్కడ బోర్డు ఏర్పాటు చేశారు.అయినా అక్రమార్కులు మట్టి కుప్పలు పోస్తూ ఆక్రమించుకోవడానికి చూస్తున్నారు. అధికారులు చెరువు ఆక్రమణలకు గురికాకుండా చూడాలని.అదేవిధంగా పట్టణ ప్రజల దాహార్తిని తీర్చడం కోసం తీసుకోవాల్సిన చర్యలు యుద్ధప్రాతిపదికన తీసుకోవాలని కోరుతున్నారు.

గుండెపోటుతో ప్రయివేట్ ఉపాధ్యాయుడు మృతి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



హార్ట్ ఎటాక్‌తో ప్రైవేట్ ఉపాధ్యాయులు మృతి చెందిన సంఘటన ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన జాగటి యాదయ్య(45) ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రిపేర్ అవుతూ మరొక పక్క ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు.ఆదివారం సాయంత్రం తన కుమారున్ని సైకిల్‌లో గాలి తక్కువగా ఉండడంతో సైకిల్ టైర్లు గాలి కొట్టేందుకు నల్లగొండ రోడ్డులోని ఓ సైకిల్ మెకానిక్‌షాప్ వద్దకు తీసుకువచ్చి సైకిల్ పంపుతో గాలి కొడుతుండగా ఒక్కసారిగా యాదయ్యకు చాతినొప్పి వచ్చి కింద పడిపోయాడు.వెంటనే గమనించిన స్థానికులు సిపిఆర్ చేసినప్పటికీ ఫలితం దక్కకపోవడంతో108 అంబులెన్స్ సహాయంతో దేవరకొండకు తరలించగా అప్పటికే యాదయ్య మృతి చెందారు.మృతునికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.యాదయ్య మృతి చెందడంతో వారి కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది.పలువురు ప్రజాప్రతినిధులు యాదయ్య కుటుంబాన్ని పరామర్శించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | ఏప్రిల్ 01 . 2024 | www.navatelangana.com

నేడు సీపీఐ(ఎం) నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ గెలుపు కోరుతూ సీపీఐ(ఎం) ఆలేరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం లక్ష్మీ గార్డెన్లో నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, ఎంఏ ఇక్బాల్, మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ ఆదివారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, చెరుపల్లి సీతారాములు హాజరు కానున్నట్లు తెలిపారు.

పోలీసుల తనిఖీల్లో రూ.1.55 లక్షలు పట్టివేత

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ వద్ద మిర్యాలగూడ టూ టౌన్ సీఐ నాగార్జున ఆధ్వర్యంలో "ల సందర్భంగా వాహనాల తనిఖీలు చేస్తుండగా ఒక వ్యక్తి రూ.1,55 లక్షల నగదును రవాణా చేస్తు పట్టుబడినాడు. ఆధారాలు అడుగగా ఎటువంటి ఆధారాలు చూపనందున అట్టి నగదును సీజ్ చేసి జిల్లా ట్రెజరీ ఆఫీస్‌కి పంపించినట్టు సిఐ నాగార్జున తెలిపారు.

మహిళలకు అందని జీరో వడ్డీ రుణం

- మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల మంజూరు
- జిల్లాలో 2.31లక్షల మంది మహిళలకు చేకూరాలని లబ్ధి
- కొత్త ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెట్టుకున్న మహిళా సంఘాలు



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

మహిళాసంఘాల్లోని సభ్యులకు వడ్డీ లేని రుణాలను అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది.వంద శాతం వడ్డీ రాయితీ రుణాల పథకాన్ని గత ప్రభుత్వం అమలు చేసినా వడ్డీని మహిళలకు అందించడంలో విఫలమైంది.ఉమ్మడి రాష్ట్రంలో మహిళా సంఘాల సభ్యులకు పావలావడ్డీకి బ్యాంకు లింకేజీ రుణాలను అందించేవారు.బ్యాంకులు నిర్ధేశించిన లెక్క ప్రకారం మహిళలు వడ్డీ, అసలు చెల్లిస్తే రాష్ట్ర ప్రభుత్వం 75 శాతం వడ్డీని రీయింబర్స్‌మెంట్ రూపంలో తిరిగి ఇచ్చేది. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత వడ్డీలేని రుణాలు అందిస్తామని ప్రకటించింది.తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేవలం రెండుసార్లు మాత్రమే వడ్డీ బకాయిలు చెల్లించారు.వడ్డీబకాయిలు కుప్పలుగా పేరుకుపోయినా మహిళలకు నామమాత్రంగానే రాయితీ డబ్బు చేతికి అందింది.కాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది నుంచి జీరో వడ్డీ రుణాలను పక్కాగా అందించాలని లక్ష్యంగా నిర్ణయించారు. జీరో వడ్డీ రుణాల పంపిణీతో మహిళాసంఘాలపై ఆర్థికభారం తగ్గనుంది.ఏది ఏమైనా మహిళా సంఘాల సభ్యులకు జీరో వడ్డీ రుణాల అంశం మరోసారి తెరపైకి రావడంతో మహిళా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో 23,124 మహిళా సంఘాలు..

జిల్లాలోని 23 మండలాలపరిధిలో 17,735 మహిళా సంఘాలు, 5 మున్సిపాలిటీలలో 5,389 మహిళా సంఘాలు ఉన్నాయి.వీటిలో సుమారు 2.31లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు.కాగా స్వయం సహాయకసంఘాల బలోపేతనమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నడుం బిగిస్తోంది.ఇప్పటికే మహిళలకు ఆర్టీసీబస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాన్ని అమలుచేస్తున్న విషయం తెలిసిందే.వివిధ ప్రభుత్వపనుల్లోనూ మహిళాసంఘాల సభ్యులను భాగస్వాములను చేయడానికి చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టే పనిని స్వయం సహాయక సంఘాలకు అప్పగించింది.ప్రభుత్వ రుణాలతో చిన్నతరహా మిల్లులు, చిరుధాన్యాలతో తినుబండారాల తయారీ వంటి పరిశ్రమలు ఏర్పాటుచేసి మహిళా సంఘాల సభ్యులు స్వయం ఉపాధిరంగంలోకి రాణిస్తున్నారు.వారిని మరింత ప్రోత్సహించే విధంగా వడ్డీ లేని రుణాలు అందజేస్తే ఉపయోగపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.గత ప్రభుత్వాలు సైతం స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు అందించాయి.సభ్యులు రుణాలను సకాలంలో చెల్లిస్తే ఆయాసంఘాలకు వడ్డీ తిరిగి చెల్లించేవి.అయితే బీఆర్ఎస్ హయాంలో వడ్డీరాయితీ చెల్లింపులు ఆగిపోయాయి.అందుకే మళ్లీ వడ్డీ లేని రుణాలందించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది.

రూ.5లక్షల బీమాతో ధీమా..

గతంలో మహిళా సంఘాల సభ్యులకు అభయహస్తం, జనశ్రీ లాంటి పథకాలతో బీమా వచ్చేది.ఎలాంటి కారణాలతోనైనా సభ్యురాలు మరణిస్తే బాధిత కుటుంబానికి రూ.30వేలు అందజేసేవరు.ఆతర్వాత పథకాలు రద్దయ్యాయి. రైతు బీమా మాదిరిగా స్వయం సహాయకసంఘాల సభ్యులకూ రూ.5 లక్షల బీమా సదుపాయం కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. అలాగే ప్రీమియం సొమ్మునూ చెల్లించనుంది. జిల్లాలో 60 ఏండ్ల వయస్సు లోబడిన సంఘాల సభ్యులకు లబ్ధిజరుగనునున్నది.కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన డిసెంబర్ మాసం నుంచి మహిళాసంఘాలు తీసుకున్న రుణాలకు ప్రభుత్వమే వడ్డీ చెల్లించనున్నట్లు డిప్యూటీ సీఎంమల్లు భట్టివిక్రమార్క ప్రకటించారు.కాగా విధివిధానాలు వెలువడాల్సి ఉంది.గతంలో తీసుకున్న రుణాలను వడ్డీతో సహా నెలవారీగా సభ్యులు చెల్లించేవారు. ఆరు నెలలకోసారి ప్రభుత్వం బ్యాంకులకు వడ్డీ సొమ్ము అందించేది. మహిళా సంఘాల నుంచి వసూలైన వడ్డీని తిరిగి ఆయా సంఘాల ఖాతాల్లో బ్యాంకులు జమచేసేవి. ఇప్పుడు కూడా ఇలాంటి విధానాన్నే అనుసరిస్తారా? కొత్త పద్ధతి ప్రవేశపెడతారా అనేది చూడాలి.

తాళం వేసి ఉన్న ఇండ్లే ఆయన టార్గెట్

- దొంగతనం కేసులో నిందితుడు అరెస్టు
- రెండు తులాల బంగారు ముద్ద, వెండికుందులు,రూ. 40 వేల నగదు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన నల్లగొండ వన్ టౌన్ సిఐ సత్యనారాయణ

నవతెలంగాణ-నల్లగొండటౌన్



తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేస్తూ ఇంట్లో చొరబడి దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని వన్ టౌన్ సీఐ జి.సత్య నారాయణ తెలిపారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు.ఈనెల 23న నల్లగొండ పట్టణంలోని సూర్యవంశీ కాలనీకి చెందిన కూసుకుంట్ల అంజిరెడ్డి తన ఇంటికి తాళం వేసి చౌటుప్పల్ ఫంక్షన్‌కి వెళ్లి తిరిగి ఈనెల 25న ఇంటికి చేరుకున్నారు. అప్పటికే కనగల్ మండలం ఎడవెల్లి గ్రామానికి చెందిన రుద్రాక్షి శ్రీను ఇంటి తాళం పగులకొట్టి ఇంట్లో ఉన్న రూ.50వేల నగదు, రెండు తులాల బంగారు ముద్ద, మూడు జతల వెండిపట్టీలు, వెండి కుందులు సుమారు 25 తులాలు, ఒక జత బంగారు చెవి కమ్మలు, దొంగిలించాడు. సోమవారం పట్టణంలో ఎస్సై సందీప్‌రెడ్డి సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానంతో పట్టుబడి చేసి విచారించగా నేరం ఒప్పుకున్నాడు.నిందితుడు నుండి రూ.40వేల నగదు, రెండు తులాల బంగారు ముద్ద, వెండి కుందులను స్వాధీనం చేసుకున్నారు.ఈ సమావేశంలో ఎస్సై శంకర్, సిబ్బంది శ్రీకాంత్,రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



- రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మర్రిగూడ

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతుసంఘం రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం అన్నారు.ఆదివారం రైతు సంఘం,సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండలంలోని తిరుగండ్లపల్లి, తమ్మడపల్లి,ఇందుర్తి గ్రామాలలో ఎండిపోయిన వరి పంటలను ఆయన పరిశీలించి మాట్లాడారు.భూగర్భజలాలు అడుగంటడంతో పంటలు ఎండిపోయి రైతులకు ఎకరాకి రూ.16 వేల నుండి 25 వేల వరకు పంట నష్టం వాటిల్లిందన్నారు.ప్రయివేట్ వ్యక్తుల వద్ద పంట పెట్టుబడికి అప్పులు తెచ్చి రైతులు వాటిని తీర్చే లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చనిపోయిన రైతుకుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా సదుపాయం కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.అదేవిధంగా అధికారులు ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి వరికి ఎకరాకు రూ.25వేలు, ఇతర పంటలకు రూ.30వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.బ్యాంక్ అప్పులను మాఫీ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పులయాదయ్య,మండల సహాయకార్యదర్శి నీలకంఠం రాములు,రైతుసంఘం మండల నాయకులు కొట్టం యాదయ్య,చెల్లం ముత్యాలు,ఉప్పునూతల వెంకటయ్య,రైతులు పాల్గొన్నారు.

రైతుసంఘం మహిళా రాష్ట్ర కన్వీనర్‌గా కందాల ప్రమీల ఎన్నిక



నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ రైతు సంఘం మహిళా రాష్ట్ర సదస్సులో రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా నకిరేకల్ పట్టణానికి చెందిన కందాల ప్రమీల రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కో కన్వీనర్‌గా కొప్పుల రజితను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కందాల ప్రమీల మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై మహిళా రైతులను సమీకరించి రైతు ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు.రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తున్న ఆదుకోవాల్సిన పాలకులు, చోద్యం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎండిపోతున్న పంట పొలాలకు వెంటనే ఎకరానికి రూ. 30 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.గ్రామాలలో నెలకొన్న తాగునీటి సమస్యలను పరిష్కరించాలన్నారు. నిధులు కేటాయించి చేతులు దులుపుకోకుండా అవి సక్రమంగా అమలయ్యేవిధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందన్నారు.ఈ సదస్సులో రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని, రైతుబంధు అందరికీ విడుదల చేయాలని, మహిళలకు యాంత్రీకరణ పనిముట్లు 90 శాతం సబ్సిడీపై ఇవ్వాలన్నారు.మహిళలకు పురుషులతో సమాన హక్కులు కల్పించాలని తీర్మానాలు చేశారు.నూతన కమిటీ నియామకం పట్ల తెలంగాణ రైతు సంఘం కౌలు రైతుల రాష్ట్ర కన్వీనర్ వీరేపల్లి వెంకటేశ్వర్లు, రైతుసంఘం జిల్లా నాయకులు కంచర్ల ఊర్మిళ, గింజలలక్ష్మి, జి.స్వరూప, మర్రి వెంకటయ్య, చలకాని మల్లయ్య, రాచకొండ వెంకన్న గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.



జబర్దస్త్ ఆది టీమ్‌కు ఘనసన్మానం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని శాస్త్ర పాఠశాలలో జరుగుతున్న నాల్గో వార్షికోత్సవ వేడుకలలో పాల్గొనడానికి వచ్చిన జబర్దస్త్ ఆది టీంకు శనివారం రాత్రి స్థానిక ఐశ్వర్యసాయి మందిరంలో ఘనస్వాగతం పలికారు. ట్రస్టు ఆధ్వర్యంలో వారికి శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లులక్ష్మి, ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, కోశాధికారి ఉప్పలవెంకటరమణ, ఉపాధ్యక్షులు గట్టు శ్యాంసుందర్ మల్లిక, వలిశెట్టిస్వప్న, తోణుపునూరు రాంబాబు తులసి, బండారు వేణుగోపాల్, మురళీధర్‌శర్మ, బ్రహ్మదేవరవేణు, వలిశెట్టి భిక్షమయ్య, జోగ్రీగల శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాసు, కాసం రామకృష్ణ, కందగట్ల సంతోష్, కందగట్ల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ.. అన్నదానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

విశ్వాస పరిచర్య ఆధ్వర్యంలో యేసుక్రీస్తు తెరిగి లేచిన దినం సందర్భంగా ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పండుగల వేడుకలు నిర్వహించారు. కుల మతాలకతీతంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని శాంతి నెలకొల్పాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు హన్యా నాయక్, రామాబాయ్ తదితరులు ఉన్నారు .

బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షునిగా వినోద్ కుమార్

నవతెలంగాణ-నాంపల్లి



బహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షునిగా నాంపల్లి మండలంలోని మల్లపు రాజుపల్లి గ్రామానికి చెందిన పల్లేటి వినోద్ కుమార్‌ను నియమిస్తు ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశం లో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ నియామకపత్రాన్ని పల్లేటి వినోద్ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నియోజకవర్గ అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి జిల్లా అధ్యక్షులు ఏకుల రాజారావుకి మునుగోడు నియోజకవర్గ బహుజన బంధువులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని బహుజన రాజ్యాధికారం బీఎస్పీ తోనే సాధ్యం అని అన్నారు.



ముస్లిములకు రంజాన్ కిట్ల పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు ఆదివారం రంజాన్ కిట్ల పంపిణీ చేశారు. డాక్టర్ల ఆర్థిక సాయంతో జనయేత్రి వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాజ్ బాబా, జరీనా సహా సహకారాలతో 60 మంది నిరుపేద కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనయేత్రి వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి తన చుట్టూ ఉన్న నిరుపేదలకు ఆర్థిక హార్దిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. కుల మతాలకు అతీతంగా జన మైత్రి సేవలు చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోగుల సందీప్, షాహిర్, అఖిల్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఉన్నతలక్ష్యంతో ముందుకు సాగాలి

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

పదో తరగతి విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని గ్రేట్ స్కూల్ ప్రధానోపా ధ్యాయులు ఎల్.బ్రహ్మచారి అన్నారు. శనివారం 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ముగియడంతో వారికి ఆదివారం పాఠశాలలో వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పదవ తరగతి తుది ఫలితాల అనంతరం మంచి నిర్ణయం తీసుకొని ఇంటర్ కోర్స్‌లలో చేరాలని విద్యార్థులకు సూచించారు. ఎంత ఎదిగినా ఉన్న ఊరును క్రమశిక్షణ నేర్పిన గురువును మరువకూడదని అన్నారు. ఉన్నత చదువులకు వెళ్లే విద్యార్థులు మంచి నడవడికతో తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకరావాలన్నారు. విద్యార్థులు పదవ తరగతి అనంతరం కూడా స్నేహ బంధాన్ని కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రపంచ రికార్డ్ మేజీషన్ రామకృష్ణ చేత మ్యాజిక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కారస్పాండెంట్ పి. బాలకృష, ఉపాధ్యాయులు యల్.శ్రీనివాసాచారి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, వెంకన్న, శ్యామ్ సుందర్, బషీర్, సోనీ, సరిత, శోభరాణి, మంజుల, మోక్షారాణి, సాయి కుమార్, కల్పన, లక్ష్మి, జమీలా తదితరలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పశువుల సంతలో వసతుల కల్పనకు కృషి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి పశువుల సంతలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూదిపాల శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి పశువుల సంతను వారు సందర్శించి సంతకు వచ్చిన వ్యాపారస్తులతో, రైతులతో పలు రకాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొంతమంది రైతులు వ్యాపారస్తులు పలు సమస్యలను దృష్టికి తీసుకురాగ వీలైనంత త్వరలో మంచినీటి సౌకర్యం, ర్యాంపు నిర్మాణం వంటి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంత కాంట్రాక్టర్ తదితరులు ఉన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ జిల్లా జడ్జి గారి కోర్టు సూర్యాపేట నందు
ఓ.పి.నెం.69 ఆఫ్ 2023

మధ్యన:
ఆకూనూరి గోపాలక్రిష్ణ ....పిటిషనర్
మరియు
బాదవత్ రమేష్ మరియు ఇతరులు ....రెస్పాండెంట్స్

టూ,
R1. Badvath Ramesh S/o.Vasram, Aged:31 years,Occ:Driver, R/o. Epoor Village, Athmakur-S Mandal, Suryapet District.

పై పిటిషనర్ మీ పై దావా పై కోర్టులో దాఖలు చేసినారు. మీకు పలుమార్లు నోటీసులు పంపినా తామీలు కావటం లేదు. కావున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా మీ హాజరు నిమిత్తము ది.15.04.2024 వాయిదా కలదు. ఆ రోజు ఉదయం 10.30 గం॥లకు స్వయం కానీ న్యాయవాది ద్వారా కానీ హాజరుకాగలరు. లేనిచో మీకు పరోక్షముగా తీర్మానించబడును.
(కోర్టువారి అనుమతితో)

PATHIPAKA SRINIVASA RAO
B.A.,LL.B.
Advocate,Suryapet.
Cell:9000120525.



గుట్టలో ఇఫ్తార్ విందు

- పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

రంజాన్ మాసం సందర్భంగా యాదగిరిగుట్ట మసీదులో ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు రంజాన్ పవిత్రమైన పండగ అన్నారు. కాంగ్రెస్ హయంలో ముస్లిం సోదరులకు అన్ని విధాల న్యాయం చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం ,మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హెమెందర్ గౌడ్ ,కాంగ్రెస్ నాయకులు బందారపు బిక్షపతి,గుండు నరసింహ ,బిట్టు హరీష్ ,ముస్లిం నాయకులు షేక్ ఉస్మాన్ షరీఫ్ , ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.